సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్ సభలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. చిత్రంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్, మెదక్ అభ్యర్థులు గాలి అనిల్‌కుమార్, వెంకట్రామిరెడ్డి మాజీమంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

సర్కారు ఏడాదైనా ఉంటదా!

నాడు పంటకోతలు, నేడు క్రాప్‌హాలిడేలు ● రుణమాఫీ ఏమాయె.. డిసెంబర్ 9 ఎటుపాయె ● పోస్టుకార్డు ఉద్యమానికి రైతన్నకు పిలుపు ● పంట బోనస్‌కు మేమెక్కడా అడ్డుపడం

రైతులకు బాండ్లు రాసి ఇయ్యాలె ● బీఆర్ఎస్ గవర్నమెంటు తెస్తా.. రైతాంగాన్ని, అన్ని వర్గాల ప్రజలని కాపాడుతా ● ఆగమాగమైతే అడివడివైపోతం ● సుల్తాన్‌పూర్ సభలో కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): రెండు రోజుల కిందట నారాయణపేట సభలో ముఖ్యమంత్రి భయం, ఆయన వణుకు చూస్తే ఈ గవర్నమెంటు ఏడాది కూడా ఉండేటట్టు లేదని అనిపిస్తున్నదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. ఎవడు ఎప్పుడు పోయి బీజేపీలో కలుస్తడో, ముఖ్యమంత్రే జంపుగొడతడో, ఏమైతదో తెలియదని, ముఖ్యమంత్రి ఈడొక మాట మాట్లాడితే, ఢిల్లీకి పోయి బీజేపీకి ఓటెయ్యమని టీవీలో చెప్తడని ఎద్దేవా చేశారు. సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలం సుల్తాన్‌పూర్‌లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. లక్షమందికిపైగా హాజరైన ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ చేసిన ప్రసంగం ఆయన మాటల్లోనే..

‘ఎన్నికల సమయంలో కాంగ్రెసోళ్లు ఎన్ని మాటలు చెప్పినరు. కేసీఆర్ రూ.లక్ష రుణమాఫీ చేసిండు. ఇగ ఉరుకుండ్రి.. ఉరికి.. ఉరికి రూ.రెండు లక్షలు అప్పు తెచ్చుకోండ్రి. డిసెంబర్ 9నాడు మాఫీ చేస్తం అని చెప్పినరు. ఎదిగిన ఆడిపిల్లలకు నెలకు రూ.2,500 ఇస్తమన్నరు. ఇట్లా ఎన్నో చెప్పినరు. ఒక్క మాటనన్నా ఖాయమున్నదా?.

> పంట బోనస్ పేరుమీద మీరు తప్పించుకోలేరు. దానికి ఎన్నికల కమిషన్ అడ్డు రాదు. మేము కూడా మీకు మీ మీద ఫిర్యాదు చేయం. ఏ రైతుకు మీరు ఎంత బాకీ ఉన్నరో అంత బోనస్‌ను చిట్టీలు రాసి ఇవ్వండి. ఎలక్షన్‌లో మీరు బాండ్లు రాసి పెట్టారు కదా, అలాగే రైతులకు బాండ్లు రాసి ఇవ్వండి. అట్లా కాకుంటే ఎలక్షన్ తర్వాత ఇవ్వండి. కానీ, బోనస్ ఎగబెడతమంటే మాత్రం ఇబ్బంది ఎదురైతది. -కేసీఆర్

> ముఖ్యమంత్రి చెప్పిండు డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తమని. యాడబోయింది డిసెంబర్ 9 తారీఖు. ‘కూసుంటే లేవ శాతగాదుగానీ, తాడిచెట్టంత ఎగురతా అన్నడట’ ఒకడు. డిసెంబర్ 9 పోయింది. అన్నీ పోయినయ్. మళ్లీ ఆగస్టు 15న చేస్తమని అంటున్నరు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వచ్చే ఏడాది చేస్తమని అంటుండు. అసలు వీళ్లు చేస్తరా? వీళ్లను నమ్మొచ్చునా? వీళ్లను వంగబీసి, మెడలు వంచి, రెండు లక్షల రుణమాఫీ చేసే బాధ్యత బీఆర్ఎస్ పార్టీ, మేము తీసుకుంటాం. బోనస్ వసూలు చేయాలన్నా, ఈ ప్రభుత్వం మెడలు వంచాలన్నా.. మేం కొట్టి వంచలేం. మీ ఓటు ద్వారానే వంచాలె. మొన్న ఎన్నికల్లల వాళ్లు ఇచ్చిన ఆగమాగం హామీలు నెరవేర్రాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో సురుకు పెట్టి సూపెడితేనే సాధ్యమైతది. అందరం కలిసి యుద్ధం చేద్దాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. బీఆర్ఎస్‌కు బలాన్ని ఇవ్వండి. రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తది. -కేసీఆర్

మరి ఈ రాష్ట్రం ఇట్లే పోవాల్నా? మేము 14 ఏండ్లు కొట్లాడి, చావునోట్లో తలకాయ పెట్టి, చచ్చేదాకా తెగబడి, రాష్ట్రం సాధించి, పదేండ్లు అన్ని రకాలుగా ప్రజలను కడుపులో పెట్టుకొని సాదుకున్నం. రైతు సోదరులను కండ్లళ్ల పెట్టుకొని కాపాడుకున్నం. వ్యవసాయం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచాలని, రైతాంగాన్ని నిలబెట్టాలని, అనేక పథకాలు పెట్టినం. ఆనాడు ఎటుచూసినా పంట కోతలు ఉండేవి. నేడు ఎటుచూసినా కరెంటు కోతలు, క్రాప్‌హాలిడేలు. ఓట్లను ఆగమాగం వెయ్యొద్దు. ఎవడో ఏదో చెబుతడు. ఇదివరకే మనం దెబ్బతిన్నం. మొన్న ఎన్నికల్లో దెబ్బలు తిన్నం. కిందిమీదికి అయిపోయినం. ఎంత ధీమాగా ఉండిరి రైతులు. ఎంత మంచిగా ఉండిరి. ఎంత బ్రహ్మాండంగా ఉండె. ఎంతమంచిగా రైతుబంధు మీ బ్యాంకులో పడుతుండె. కరెంటుఎంత మంచిగా వచ్చేది. చెర్లు, కుంటలు ఎంతమంచిగా నిండి ఉండె. ఎంత మంచిగా నీళ్లు వస్తుండె. మీ వడ్ల డబ్బులు ఎలా ఇచ్చేది. ఇవన్నీ ఎటుపాయె.

బోనస్ బోగస్ కానివ్వొద్దు

కొద్దిమందికి రైతుబంధే ఇయ్యలేదు. పంటలు చేతికొచ్చినా వాటిని కొనే దిక్కులేదు. కనీసం మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తమన్నరు. బోనస్.. బోగస్సేనా?. ఇవాళ తప్పుడు వానలు పడే అవకాశాలు ఉన్నాయి. అక్కడక్కడ వడ్లు తడిసిపోతున్నాయ్. కాంటాలు పెడుత లేరు. వడ్లు కొంట లేరు. దానిమీద ప్రభుత్వానికి నియంత్రణ లేదు. మేము కడుపులో పెట్టుకొని కాపాడిన రైతులు ఇవాళ ఆగమాగం అవుతున్నరు. రైతు బంధు రాకపోతే అప్పుల పాలైండ్రు. లక్షల మోటార్లు కాలినయ్. ట్రాన్స్‌ఫార్మర్లు కాలినయ్. మూడెకరాలకు ఒక ఎకరమే పండింది. ఆ ఎకరం పంట కొనే దిక్కులేదు. డబ్బులు ఇస్తడో లేదో తెలియదు. మద్దతు ధర, బోనస్ వస్తలేదు. బోనస్ బోగస్ కానివ్వొద్దు. అందరం కలిసి కొట్లాడదాం. ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నా.

పోస్టుకార్డుతో ఉద్యమించాలె

హరీశ్ నాయకత్వంతో సిద్దిపేటోళ్లు మంచి దారి చూపించిర్రు. పోస్టుకార్డు ఉద్యమం చేస్తున్నారు. రూ.రెండు లక్షల రుణమాఫీని వెంటనే చేయాలని, ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలని, పంటల బోనస్ ఇవ్వాలని, వడ్లు వెంటనే కొనుగోలు చేయాలని పోస్టుకార్డు ఉద్యమం ప్రారంభించిన్రు. సిద్దిపేటను ఆదర్శంగా తీసుకొని రేపటి నుంచే రైతాంగం పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాలని యావత్ తెలంగాణ రైతాంగానికి సూల్తాన్‌పూర్ వేదిక నుంచి నేను పిలుపునిస్తున్నా. రైతుబంధు అడిగితే ఒక మంత్రేమో చెప్పుతో కొట్టండ్రి అంటడు. ఇంత అన్యాయం మీ కండ్లముందే జరగాల్నా.. దయచేసి ఆలోచన చేయాలి. ఓట్లేసుడంటే ఏదో ఆగమాగం కాదు. ఆలోచించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలె.

రోడ్ల మీద బిందెలతో ఆడబిడ్డలు

మిషన్ భగీరథతో ఆరు సంవత్సరాలు ఏ ఇంట్ల చూసినా నీళ్లు దుంకినయ్. మనం బ్రహ్మాండంగా పండగ చేసుకున్నాం. రోడ్ల మీద ఏ ఆడబిడ్డా కనపించలేదు. బిందెలు కనవడ్లేదు. నీళ్ల ట్యాంకర్లు కనబడలేదు. మళ్లీ నీళ్ల ట్యాంకర్లు ఎందుకు వస్తున్నయ్? నాడు నేను లంబాడతండాకుపోతే మా ఇంటికే నీళ్లు వస్తున్నయని చిమ్నీబాయి చెప్పింది. మళ్లీ నీళ్ల ట్యాంకర్లు ఎందుకు వస్తున్నయ్? అంటే చేతగాని ప్రభుత్వం ఉంది. అసమర్థులు ఉన్నారు. ఉన్న వసతులు కూడా వాడుకోని రావడం లేదు. 9 ఏండ్లు నడిచిన కరెంటు ఇవ్వత్తలేదు. ఆరేండ్లు నడిచిన నల్లానీళ్లు ఇవ్వొత్తలేదు. రైతులను కాపాడే పరిస్థితి లేదు. రైతు బంధు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ విధంగా మళ్లీ మొదటకు తీసుకొస్తున్నారు.

బీఆర్ఎస్‌కు ఉల్టా ఓట్లు గుద్దితేనే

ఎన్నికలప్పుడు ఎన్ని మాటలు మాట్లాడిండ్రు. కల్యాణలక్ష్మి లక్ష రూపాయలే కాదు, తులం బంగారం కూడా ఇస్తమన్నారు. ఎవ్వ

> ఇవన్నీ ఏమైనవని ముఖ్యమంత్రిని అడిగితే.. ‘నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటం, నీ పేగులు తీసి మెడలో వేసుకుంటం, నిన్ను పండవెట్టి తొక్కుతం, నీ ముడ్డిమీద చెడ్డీలు గుంజుతం’ అని అంటుండు. నేను పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్కసారైనా ఇసొంటి మాట విన్నారా? ఇంత అగౌరవంగా మాట్లాడినమా? -కేసీఆర్

రికైనా వచ్చినయా? ఏ ఇంటికైనా ఇచ్చారా? ఇన్ని వాగ్దానాలు చేసి, ఇన్ని మాటలు చెప్పి, మీ ఓట్లు తీసుకొని, అధికారంలోకి వచ్చి అన్నీ ఎగబెట్టి మళ్లా ఓట్లు అడుగుతున్నారు. ఎట్ల వేస్తరు ఓట్లు? ఒకవేళ వేస్తే మేము ఎన్ని చెప్పినా, మళ్లా మాకే గుద్దిర్రని అన్నీ ఎగబెడతారు. ఇవ్వాళ ఉల్టా గుద్ది బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే ప్రభుత్వం మెడలు వంచుతది. మీకు న్యాయం జరుగుతుంది.

బీజేపీ అక్కరకు రాని చుట్టం

బీజేపీ ఏమన్న పనిచేసిందా మన రాష్ట్రానికి. పెద్దలు నేర్పిన్రు. ‘అక్కరకు రానిచుట్టము.. మొక్కిన వరమీయని వేల్పు .. మోహరమున దానెక్కిన బారని గుర్రము.. గ్రక్కున విడవంగవలయు గదరా సుమతి’ అని. బీజేపీ ఒక అక్కరకు రాని చుట్టము. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇయ్యలె. ఒక నవోదయ ఇయ్యలె. ఒక జాతీయ ప్రాజెక్టు ఇయ్యలె. బీజేపీ గురించి హరీశ్‌రావు చెప్పినవన్నీ వందశాతం కరెక్టు. బీజేపీకి ఓటేసినా, మంజీరనదిలో పడేసినా అంతే. యువత గాడ్పుకు కొట్టుకుపోకుండా, పిచ్చిపిచ్చిగా, గుడ్డిగ కాకుండా ఆలోచించి ఓటెయ్యాలె. ఇయ్యాల తెలంగాణకు న్యాయం జరగాలంటే, తెలంగాణ హక్కులు కాపాడాలంటే, తెలంగాణ ప్రాజక్టులు పూర్తి కావాలంటే, రైతాంగానికి మళ్లా మేలు జరగాలంటే ఈ ఆగమాగం పార్టీలు కాదు, తెలంగాణ హక్కుల కోసం పేగులు తెగేదాక కొట్లాడే ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ పార్టీ. గులాబీ జెండా. ఆ జెండా ఉన్న కారు గుర్తునే ఆదరించాలె. తెలంగాణ తెస్తా అని ఆనాడు మీ బిడ్డగానేను చెప్పిన. ఇప్పుడు మళ్లా చెప్తున్నా. మీ ఆశీర్వచనంతోని మళ్లా ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ గవర్నమెంటు తెస్తా. రైతాంగాన్ని, అన్ని వర్గాల ప్రజలని కాపాడుతా. దళితబిడ్డలకు మళ్ల దళితబంధు ఇచ్చి తీరతా’ అని కేసీఆర్ స్పష్టం చేశారు.

> ప్రజాస్వామ్యంలో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలి. మన కండ్లముందే మనల్ని మోసం చేస్తుంటే, మళ్ల వాళ్లకే సద్దిగడితే, మళ్ల వాళ్లకే ఓట్లేస్తే, ఎటుగాకుండ ఆగమైతం. సంగమేశ్వర, బసవేశ్వర కావాలన్నా, కాళేశ్వరం పనులు పూర్తికావాలన్నా, కడుపునిండా మళ్లా నీళ్లు రావాలన్నా, కరెంటు మంచిగ రావాలన్నా ఈ ప్రభుత్వం మెడలు వంచాలె. కాంగ్రెస్‌ను గతంలో కూడా మీరు 60 ఏండ్లు చూసినరు. ఇంకా ముందటికి మోసపోతె దెబ్బతింటం. -కేసీఆర్

ఎలపట, దాపట కొల్యాగల్లెక్క ఉన్నరు

మెదక్‌లో వెంకట్రామిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్‌కుమార్‌ను నిలబెట్టినం. ఇద్దరు ఎలపట, దాపట కోల్యాగల్లెక్క ఉన్నరు. ఇద్దరు చదువుకున్నోళ్లు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముక్కు పిండి, మీ హక్కులను సాధించాలంటే వాళ్లను బ్రహ్మాండంగా గెలిపియ్యాలె. వెంకట్రామిరెడ్డి ఒక ఐఏఎస్ అధికారి, ఈ జిల్లాకు సేవజేసినవాడు, ఆయనకు డబ్బులు అవసరంలేదు. సేవచేద్దాం అని వచ్చాడు. అనిల్‌కుమార్ 2000 సంవత్సరం నుంచి తెలంగాణ ఉద్యమంలో ఉండి పోరాటం చేసిన బిడ్డ. బలహీన వర్గాలకు చెందిన బిడ్డ. మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డిని, జహీరాబాద్ నుంచి అనిల్‌కుమార్‌ను గెలిపించమని కోరుతున్నా. ఆగమాగమైతే అడివడివైపోతం.

సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్ సభలో కేసీఆర్ ప్రసంగానికి హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్న ప్రజలు

పోలీసులు దౌర్జన్యం బంద్ జేయాలె

హైదరాబాద్, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): పోలీసులు వారి విధులను మాత్రమే నిర్వహించాలని, దౌర్జన్యాలు ఆపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హెచ్చరించారు. ఆయన మాటలతో సభలో ఒక్కసారిగా హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. ‘మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. అప్పుడు మీ గతి ఏమవుతుందో ఆలోచించాలి’ అని హెచ్చరించడంతో ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించింది. పోలీసులకు సంబంధించి కేసీఆర్ చేసిన ప్రతి మాటకు ప్రజల నుంచి భారీ స్పందన కనిపించింది. సుల్తాన్‌పూర్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

ఒక్కరినైనా వేధించినమా?

‘ఇవాళ సభలో ఉన్నోళ్లు తక్కువే. నేను వస్తున్నప్పుడు 150 లారీలను దాటుకొని వచ్చినా. పోలీసోళ్లు లారీలను ఆపుతున్నారు.నేను పోలీసు మిత్రులకు మనవి చేస్తున్నా. మీ డ్యూటీ మీరు చేయండి. పదేండ్లు మేము కూడా అధికారంలో ఉన్నాం. అమాయకులను కొట్టడం, బెదిరించడం వంటివి చేయలేదు. బీఆర్ఎస్ ఫ్లెక్సీలను పీకేయడమేనా మీ డ్యూటీ. పోలీసు మాట ఎత్తంగనే ప్రజలు ఎలా గోల చూస్తున్నారో చూడండి. ఇప్పటికైనా మీ అరాచకాలు బంద్ చేయండి. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తది. అప్పుడు మీ గతి ఏమైతదో ఆలోచన చేసుకోవాలి. పదేండ్లు నేను ముఖ్యమంత్రిగా ఉన్నా. ఒక్కరోజైనా దౌర్జన్యం చేసినమా? ఎవరినైనా వేధించినమా? మరెందుకు మీరు మితిమీరిన పనులు చేస్తున్నారు. పోలీసు సోదరులారా దయచేసి మానుకోండి. మేము అన్నీ రికార్డు చేస్తున్నాం. ఈ ప్రజల స్పందన చూసైనా మీరు మారాలె.

మాధవరావు ఘటనపై కమిటీ వేయండి

ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి జిల్లా ధర్మారానికి చెందిన మా కార్యకర్త, తెలంగాణ ఉద్యమకారుడు సల్వాజీ మాధవరావు సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టిండని, ఆయనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు తరలించారు. ఆయన ఇవాళ కరీంనగర్ జైలులో ఉన్నాడు. డీజీపీకి గౌరవం ఉంటే మాధవరావు ఘటనపై సీనియర్ ఆఫీసర్‌తో స్పెషల్ కమిటీ వేయాలి. ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్ ఎలా దౌర్జన్యానికి పాల్పడ్డారో వాళ్ల మీద చర్యలు తీసుకోవాలి. మేము న్యాయస్థానం తలుపులు తడతామని హెచ్చరిస్తున్నా. మేము కూడా మస్తుగా చూసినం. నేను కేంద్రమంత్రి, రాష్ట్ర మంత్రిగా పనిచేశా. ఇదే జిల్లాలో 20 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉన్నా. ముఖ్యమంత్రిగా పనిచేసినా. కానీ నేను పోలీసులతో ఎన్నడూ దౌర్జన్యాలు చేయించలేదు. మీరు అనసవరంగా వీటిల్లోకి రాకండి. రాజకీయాలు చేసేవాళ్లు చేస్తారు. మీరు అనవసరంగా ఇందులోకి రాకండి. మీకు అవసరం లేదు’ అని కేసీఆర్ పేర్కొన్నారు.

సల్వాజి మాధవరావుపై అక్రమ కేసు ఇలా..

ధర్మారం, ఏప్రిల్ 16 : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి సల్వాజి మాధవరావు ఇటీవల సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు పోలీసులు అక్రమంగా కేసు నమోదుచేశారు. అంతేగాక కరీంనగర్ జైలుకు తరలించారు. గత నెల 18న సాయంత్రం మాధవరావు తనను కులం పేరిట దూషించారని ధర్మారానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు సోగాల తిరుపతి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఈ నెల 3న ఏసీపీ జీ కృష్ణ సాక్షులను విచారించి కులం పేరిట దూషించినట్టుగా నిర్ధారించారు. దీంతో ఏసీపీ ఆదేశాల మేరకు ఈ నెల 12న మాధవరావును పోలీసులు అరెస్ట్ చేసి నందిమేడారం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎదుట హాజరుపరిచారు. ఆయనకు ఈ నెల 25 వరకు రిమాండ్‌కు పంపించారు.

మహనీయుడు అంబేద్కర్‌కు అవమానమా?

- లిల్లీపుట్‌గాళ్ల ప్రభుత్వంలో అడ్డబిడ్డం పనులు
- 125 అడుగుల విగ్రహానికి నివాళులు అర్పించలే
- దళితబంధును బంద్ పెడితే నోరు మూసుకుందామా?
- సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్ట్‌లను పక్కన పెట్టారు
- ఉద్యోగ, ఉపాధ్యాయులు, మేధావులు ఆలోచించాలె
- ఎన్ని జన్మలెత్తినా మెదక్ జిల్లా రుణం తీర్చుకోలేను
- సుల్తాన్‌పూర్ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): ‘గుడ్డి లక్ష్మి వచ్చినట్టు అప్పుడప్పుడు రాజకీయాల్లో లిల్లీపుట్‌గాళ్లకు అధికారం వస్తుంది. ప్రజలు రాష్ట్రాన్ని బాగుచేయమని అధికారం ఇస్తారుగానీ అడ్డందిడ్డం పనులు చేయమని చెప్పరు’ అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ‘ప్రజా ఆశీర్వాద సభ’ మంగళవారం సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్‌లో జరిగింది. సభలో కేసీఆర్ ప్రసంగిస్తూ రాష్ట్రప్రభుత్వ విధానాలపై దుమ్మెత్తిపోశారు. తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ గొంతుక ఎంత ముఖ్యమో వివరించారు. కేసీఆర్ చేసిన ప్రసంగం ఆయన మాటల్లోనే..

బీఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లెందుకు.. సీట్లెందుకు? అని ఇయ్యాల ఇయ్యాల కొంత మంది తెలివిలేనివాళ్లు, అడ్డంపొడుగు మాట్లాడేవాళ్లు వాగుతున్నరు. ఇప్పుడు పరిస్థితి ఎట్లా అయ్యిందంటే పాలిచ్చే బర్రెను ఎత్తేసి దున్నపోతును తెచ్చుకున్నట్టు అయ్యింది. రాజకీయాలల్లో అప్పుడప్పుడు గమ్మత్తుగా గుడ్డిలక్ష్మి వచ్చినట్టు కొంతమంది

> బీఆర్ఎస్‌కు ఇప్పుడే ఓట్లు, సీట్లు కావాలె. ఎందుకంటే ఆనాడు మెదక్ ప్రజలు నన్ను ఆశీర్వదించకపోతే నేను వెళ్ల కరీంనగర్ బిడ్డగా గెలవకపోతే, పార్లమెంట్‌లో తెలంగాణ బిడ్డగా గర్జించపోతే తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా వచ్చేది? ఈరోజు కూడా తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు, హక్కులు నెరవేరాలంటే కచ్చితంగా బీఆర్ఎస్ బిడ్డలు పార్లమెంట్‌లో ఉంటేనే నెరవేరుతాయి. -కేసీఆర్

లిల్లీపుట్‌గాళ్లకు అధికారం వస్తది. ప్రజలు మాకు సేవ చేయాలని, రాష్ట్రాన్ని బాగు చేయాలని, గత ప్రభుత్వం కన్నా ఇంకా మంచి పనులు చేయమని అధికారం ఇస్తరు. అంతే గానీ అడ్డందిడ్డం పనులు చేయమని చెప్పరు.

మహనీయుడిని అవమానించారు

మన దేశంలో ఉన్న చట్టాల ప్రకారం, మహనీయుడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్ 3 పెట్టినరు కాబట్టి, ఆయన పుణ్యమా అని మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఆ మహనీయుడిని గౌరవించుకోవాలని, గుండెల్లో పెట్టుకోవాలని, ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా 125 అడుగులు ఎత్తుండే అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసుకున్నం. పోయిన ఏడాది బ్రహ్మాండంగా ఆవిష్కరణ చేసుకున్నం. విగ్రహం పెట్టిన తర్వాత తొలిసారిగా (సోమవారం) అంబేద్కర్ జయంతి వచ్చింది. ఈ లిల్లీపుట్‌గాళ్ల ప్రభుత్వం ఏం చేసింది? అక్కడికి గవర్నమెంట్ పోలేదు, హిమాలయ పర్వతమంత ఎత్తున్న ఆ మహనీయుడి విగ్రహానికి ఒక్క పువ్వు కూడా పెట్టలే. ఒక్క పూలమాల వెయ్యలే. అంజలి ఘటించలే. విగ్రహాన్ని చూడటానికి అనేక రాష్ట్రాల నుంచి ప్రజలు వచ్చారు. వాళ్లకు కనీసం మంచినీళ్లు ఏర్పాటు చేయలేదు. గేట్లు బంద్‌చేసి, తాళాలు వేశారు. దీనిని ఏమంటరు. అహంకారమా? కండకావరమా? అజ్ఞానమా? ఎవరు పెట్టినా విగ్రహం విగ్రహమే కదా. దళితబిడ్డలను అడుగుతున్న అంబేద్కర్‌ను అవమానిస్తే మౌనం పాటిద్దామా? దళితబంధును బంద్ పెడితే నోరు మూసుకొని పడుందామా? ఇయ్యాల ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వాళ్లకు సురుకు పెట్టాలె. బిడ్డా మీరు మోసం చేస్తే కింద పడగొ

డతం అని జవాబు చెప్పాలె.

కోల్డ్ స్టోరేజీలోకి సంగమేశ్వర, బసవేశ్వర

ఒకప్పుడు ఇదే లిల్లీపుట్ గాళ్ల పార్టీ మన నోరు కొట్టి, మనల్ని ఎండబెట్టి సింగూరు ప్రాజెక్టు నుంచి ఒక్క చుక్క నీళ్లు కూడా ఇవ్వకుండా హైదరాబాద్‌కు తరలించినరు. బాధపడ్డం, ఏడ్చినం, పొలాలు ఎండిపోయినయి. అటు నిజామాబాద్ వాళ్లు, ఇటు మెదక్ వాళ్లు ధర్నాలు చేసినా నీళ్లు ఇయ్యలే. తెలంగాణ వచ్చినంక హరీశ్‌రావు ఇరిగేషన్ మంత్రిగా ఉండి జటాజటా కాలువలు తవ్వితే ఆందోల్‌కు నీళ్లు వచ్చినయి. పంటలు పండినయి. ఇయ్యాల ఈ లిల్లీపుట్ గాళ్లు ఏం చేస్తున్నరు? కాళేశ్వరం నీళ్లతో సింగూరుకు లింకు పెట్టుకున్నం కాబట్టి అటు నిజాం సాగర్‌గానీ, ఇటు మెదక్ జిల్లాగానీ మల్లన్న సాగర్‌తో కలుపుకున్నం కాబట్టి నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్‌కు తలా లక్ష ఎకరాలకు నీళ్లు వచ్చేటట్టు బ్రహ్మాండంగా సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్టులు పెట్టుకున్నం. దాన్ని ఇప్పుడు ఎందుకు కోల్డ్‌స్టోరేజీలో పెట్టినరు? ప్రజలు ఆలోచించాలి. తొమ్మిదేండ్లళ్ల కన్నురెప్ప కొట్టేంతసేపైనా కరంటు పోయిందా? ఇయ్యాల పోతున్నదా? లేదా? మరి ఇట్లే పోవాల్నా? ఉండాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలి.

ఎన్ని జన్మలెత్తినా మెదక్ రుణం తీర్చుకోలేను

నేను రాజకీయంగా ఎంతో ఎత్తు ఎదగడానికి, తెలంగాణ రాష్ట్రం సాధించే పోరాట పటిమను నాకు అందించి, నన్ను పెంచింది ఈ మెతుకు సీమ. జిల్లా ప్రజలు ఇచ్చిన బలం వల్లనే ఢిల్లీతో కొట్లాడి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నం. ప్రజల దీవెనలు, అండదండలు, ఆశీర్వచనం లేకపోతే ఈ మెతుకుగడ్డ నీళ్లు, రక్తం నా శరీరంలో లేకపోతే నాకు ఈ స్థాయి వచ్చేదే కాదు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా హరీశ్‌రావు, ఇతరుల నాయకత్వంలో ఏ జిల్లాలో రానంత భారీ మెజార్టీ ఇచ్చి ఏడుమంది ఎమ్మెల్యేలను గెలిపించిన నా మెతుకుసీమ గడ్డకు రెండు చేతులెత్తి నమస్కరిస్తున్నా. ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీర్చుకోలేను.

ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించాలె

‘తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయు సోదరులను కోరుతున్నా. నాలుగు నెలలుగా ఏమవుతున్నదో ఆలోచించాలె. బీఆర్ఎస్ ప్రభుత్వం మీకు ఎంత గౌరవం ఇచ్చిందో గుర్తు చేసుకోవాలె’ అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కోరారు. సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలం సుల్తాన్‌పూర్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.. ‘ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎంత జీతం ఇచ్చినం. ఎంత పెద్ద పీఆర్సీలు ఇచ్చినం. తెలంగాణ స్పెషల్ ఇంక్రిమెంట్ ఎట్లా ఇచ్చినం. ఇవన్నీ మీరు మర్చిపోయి ఆగమాగం, అడివడివి అయితమంటే మీరే నష్టపోతరు తప్ప బీఆర్ఎస్ పార్టీ కాదు. మీకు తెలివితేటలు, బుద్ధి, గౌరవం ఉన్నది కాబట్టి ఆలోచన చేసి చెక్ బ్యాలెన్స్ చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులను కోరుతున్నా. ఎన్నికలు వస్తే ఆగమాగం కావొద్దు, నిలకడగా ఆలోచన చేయాలె, నిజానిజాలు తెలుసుకోవాలె, అప్పుడే సరైన న్యాయం జరుగుతది. మేధావులుగా ఆలోచించాలని, గవర్నమెంట్‌కు ముకుతాడు వేయాలని అప్పీల్ చేస్తున్నా’ అని కేసీఆర్ పేర్కొన్నారు.

> ఒక్క విగ్రహంతోనే ఆగిపోలేదు. సచివాలయానికి కూడా మహనీయుడు అంబేద్కర్ పేరే పెట్టుకున్నం. విగ్రహం దగ్గరికిపోనప్పుడు ఆ సచివాలయంలో సిగ్గులేకుండా ఎందుకు కూర్చుంటున్నరు? అది కూడా అంబేద్కర్ పేరుమీదనే ఉన్నది కదా. యాదగిరిగుట్ట కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే కట్టింది. మరి అక్కడికి పోయి ఎందుకు మొక్కుతున్నరు. ఎమ్మెల్యేలు ఉన్న క్వార్టర్లు కూడా బ